RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

19 జనవరి 2023

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :319

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేసీఆర్ గుజరాత్ లో ఎందుకు పోటీ చేయలేదు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించడం పట్ల టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడతానన్న కేసీఆర్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. మోదీని రక్షించడానికే కేసీఆర్ కాంగ్రెస్ పై నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కు నిజంగానే బీజేపీని ఓడించాలనే కోరిక ఉంటే, వెళ్లి గుజరాత్ లో పోటీ చేయొచ్చు కదా అని అన్నారు. బీజేపీ చెర నుంచి దేశాన్ని విడిపిస్తామని చెబుతున్న కేసీఆర్... హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదని నిలదీశారు. సంవత్సరాల తరబడి మోదీతో కేసీఆర్ అంటకాగారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశంలో అనేక పరిశ్రమలను ఏర్పాటు చేస్తే మోదీ అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. ఎల్ఐసీ, విశాఖ ఉక్కు పరిశ్రమలను తీసుకువచ్చింది కాంగ్రెస్ సర్కారేనని తెలిపారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్ తదితర ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మితమయ్యాయని వివరించారు.

## ప్రజల అభిమానానికి విలువ కట్టలేం



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశం ప్రమాదంలో పడిందని కేసీఆర్ బాధపడుతున్నారని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. మోడీ సర్కారుపై పోరాటం చేస్తున్న ఆయనకు తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని అందుకే దేశమంతా తెలంగాణ పేరు మార్మోగుతోందని ప్రశంసించారు. కంటి వెలుగు లాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. పంజాబ్ లోనూ కంటి వెలుగు తరహా స్కీం అమలు చేస్తామని మాన్

వివరాలు 2లో..

## మొహాల్లా క్లినిక్‌లు చూసి కేసీఆర్ బస్తీ దవాఖాన పెట్టిండు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కంటి వెలుగు కార్యక్రమం గొప్ప సంకల్పమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 4కోట్ల మందికి ఫ్రీ ఐ చెకప్ చేయించడం మామూలు విషయం కాదని చెప్పారు. పంజాబ్ లోనూ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ల కాన్సెప్ట్ అద్భుతంగా ఉందని కేజ్రీవాల్ ప్రశంసిం చారు. ఢిల్లీలో ఆప్ సర్కారు ఏర్పాటు చేసిన మొహల్లా క్లినిక్ లను

వివరాలు 2లో..

## కేసీఆర్‌కు అండగా ఉంటం



హైదరాబాద్(శుభ తెలంగాణ): పోరాటాల గడ్డ తెలంగాణలో సుపరిపాలన కొనసాగుతోందని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో కేసీఆర్ సర్కారును ప్రశంసలతో ముంచెత్తారు. బీఆర్ఎస్ ఏర్పాటుతో భావసారూప్యత కలిగిన పార్టీలు ఒక్కటయ్యే అవకాశం వచ్చిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రజలకు మద్దతుగా

వివరాలు 2లో..



మోదీ 2024లో నువ్వు ఇంటికి.. మేం ఢిల్లీకి.. : సీఎం కేసీఆర్

ప్రశ్నించేందుకు, చైతన్యం తెచ్చేందుకు పుట్టిందే బీఆర్ఎస్

- ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- 100 ఎకరాల్లో సభ.. జనసంద్రంలా మారిన వైనం
- ఉత్సాహంగా ప్రసంగించిన తెలంగాణ సీఎం
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో చెప్పిన కేసీఆర్

వివరాలు 2లో..

# అధికారంలోకి వస్తే దేశమంతా రైతు బంధు, ఫ్రీ కరెంట్

## ఆర్థిక సంక్షోభంలో టీఆర్ఎస్ ప్రభుత్వం



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశాన్ని విమర్శించడం సీఎం కేసీఆర్‌కు అలవాటైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశాన్ని చైనా, పాకిస్థాన్?లతో పోల్చడం కేసీఆర్?కు పరిపాటిగా మారిందన్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ నిర్వహించిన సభపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 9ఏళ్లలో ఒక్క రూపాయి అవినీతికి పాల్పడని ఘనత మోడీ ప్రభుత్వానిదన్నారు. మేకిన్ ఇండియాతో వందే భారత్ రైళ్లు తయారు చేసుకుంటున్నట్లు చెప్పారు. 9 వందల కోట్ల నుంచి 15వేల కోట్లకు ఎగుమతులు

వివరాలు 2లో..


## సినిమాలపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దు

- బీజేపీ నేతలకు సూచించిన ప్రధాని
- పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో సూచన
- పఠాన్ సినిమాపై నిషేధం నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): సినిమాలపై నాయకులు చేసే కామెంట్లను మీడియా హైలైట్ చేస్తోందని, టీవీలు రోజంతా ప్రసారం చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పేర్కొన్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఈమేరకు ఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న మోదీ.. మంగళవారం పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. అనవసర వ్యాఖ్యలు చేసి ప్రచారంలో ఉండొద్దని హితవు పలికారు. షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణే నటించిన పఠాన్ సినిమాపై వివాదం రేగడం తెలిసిందే! ఈ సినిమా ప్రదర్శనను నిషేధించాలని పలువురు నాయకులు, ఇతర సంఘాలు పిలుపునివ్వడం వివాదానికి దారితీసింది. ఈ సినిమాలో హీరోయిన్ కాషాయ రంగు దుస్తులు ధరించడంపై బీజేపీ నేతలు పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ మంత్రి నరోత్తమ్ మిశ్రా వంటి నేతలు చేసిన వ్యాఖ్యలను మీడియా హైలైట్ చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ తాజాగా పార్టీ నేతలకు సూచనలు చేసినట్లు సమాచారం.

## ఉక్రెయిన్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం... హోం మంత్రి సహా 18 మంది మృతి



- ఉక్రెయిన్ లో అత్యంత విషాద ఘటన
- కీవ్ నగర శివార్లలో కుప్పకూలిన హెలికాప్టర్
- హోం మంత్రి, డిప్యూటీ హోంమంత్రి, సహాయ మంత్రి దుర్మరణం
- మృతుల్లో ముగ్గురు చిన్నారులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉక్రెయిన్ లో అత్యంత విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ హెలికాప్టర్ కూలిపోయిన ఘటనలో ఉక్రెయిన్ హోం మంత్రి డెనిస్ మొనాస్టిర్ స్కీ సహా 18 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో డిప్యూటీ హోంమంత్రి యెవ్ గెనీ యెనిన్, సహాయ మంత్రి యూరీ లుబ్కోవిచ్ కూడా ఉన్నారు.

వివరాలు 2లో..

## 2023లో మోగిన అసెంబ్లీ ఎన్నికల నగారా




- నాగాలాండ్, మేఘాలయలలో ఫిబ్రవరి 27న ఎన్నికలు
- త్రిపుర అసెంబ్లీకి ఫిబ్రవరి 16న ఎన్నికలు
- మార్చి 2వ తేదీన మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

వివరాలు 2లో..

## నా మాటల్ని వక్రీకరించిన్రు



హైదరాబాద్(శుభ తెలంగాణ): 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మా రిస్తే 100 సీట్లు గ్యారెంటీ అన్న కామెంట్స్ పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించారు. తన వ్యాఖ్యల్ని

వివరాలు 2లో..

# అధికారంలోకి వస్తే దేశమంతా రైతు బంధు, ఫ్రీ కరెంట్

బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తర్వాత నిర్వహిస్తున్న తొలి సభలో తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఈ భారీ బహిరంగ సభకు జనాలు పోటెత్తారు. 100 ఎకరాల్లో జనసంద్రాన్ని చూసిన కేసీఆర్ కూడా ఉత్సాహంతో ప్రసంగించారు. దేశంలో చైతన్యం రగిల్చేందుకే బీఆర్ఎస్ పుట్టిందని వెల్లడించారు. దేశం తన లక్ష్యాన్ని కోల్పోయిందని విమర్శించారు. 2024లో తాము ఢిల్లీకి వెళ్లడం... మోదీ ఇంటికి వెళ్లడం ఖాయమని ఉద్ఘాటించారు. దేశంలో ఎన్నో వనరులు ఉన్నాయని, 139 కోట్ల జనాభా ఉన్న దేశంలో మనం పిజ్జాలు, బర్గర్లు తినాలా? కందిపప్పు, పామాయిల్ దిగుమతి చేసుకోవాలా? అని ప్రశ్నించారు. నీటి వనరులు ఉన్నా తాగేందుకు విషపు నీరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి అంశాలపై ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తారు... కానీ అది ఉలుకూ పలుకూ లేని విధంగా తయారైంది అని అన్నారు. దేశంలో ఇంకా నీటి యుద్ధాలు అవసరమా? అని నిలదీశారు. మంచి నీరు ఇవ్వడం కేంద్రానికి చేతకావడంలేదని వ్యాఖ్యానించారు. కేంద్రం రాష్ట్రాల మధ్య గొడవలు పెడుతోందని అన్నారు. నదీజలాలు సముద్రం పాలవుతుంటే చూస్తూ కూర్చుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు వదిలేసి రాజకీయ విమర్శలతో కాలం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నదీ జలాలు ప్రజల గొంతు నింపాలి, పొలాలను తడపాలి అని కేసీఆర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇలాంటివి సాకారం చేసేందుకే బీఆర్ఎస్ పుట్టిందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అవసరమైతే మరో ఉద్యమం తప్పదని తన పోరాట నైజాన్ని చాటారు. మోదీ విశాఖ ఉక్కును అమ్మేస్తానని చెబుతున్నాడని, కానీ, విశాఖ ఉక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటుపరం కానివ్వబోమని కేసీఆర్ ఖమ్మం సభలో స్పష్టం చేశారు. విశాఖ ఉక్కును జాతీయం చేస్తామని అన్నారు. ఎల్ఐసీని మళ్లీ ప్రభుత్వపరం చేస్తామని పేర్కొన్నారు. విద్యుత్ రంగ కార్మికులు, ఎల్ఐసీ ఉద్యోగులు పిడికిళ్లు బిగించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

కష్టాలు కన్నీళ్ల నుంచి దేశ ప్రజల్ని కాపాడేందుకే బీఆర్ఎస్ పుట్టిందని సీఎం కేసీఆర్ అన్నారు. సహజ వనరులు ప్రజలకు దక్కేలా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రకటించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మోదీ హయాంలో తెలంగాణలో తప్ప దేశమంతటా కరెంటు కోతలే ఉన్నాయని విమర్శించారు. అసలు దేశంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, లక్షల కోట్ల సంపద ఏమైపోయిందో తెలియడం లేదని కేసీఆర్ వాపోయారు.

**నీళ్ల కోసం యుద్ధాలెందుకు?**

కేంద్రం నీళ్ల కోసం రాష్ట్రాల మధ్య గొడవలు పెట్టి చోద్యం చూస్తోందని కేసీఆర్ విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75ఏండ్ల తర్వాత కూడా నీటి యుద్దాలు ఎందుకని ప్రశ్నించారు. దశాబ్దాల క్రితం కట్టిన ప్రాజెక్టులు తప్ప కొత్తవి మళ్లీ కట్టలేదని, ఏండ్లు గడుస్తున్నా నీటి వివాదాలు పరిష్కారం కావడం లేదని అన్నారు. రేపో మాపో హరి అనేటోళ్లను ట్రైబ్యునళ్లలో కూర్చోబెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మిషన్ భగీరథ తరహాలో ఐదేళ్లలో ఇంటింటికీ మంచి నీళ్లు అందిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

**అధికారంలోకి వస్తే ఫ్రీ కరెంట్**

దేశంలో 4లక్షల10వేల మెగావాట్ల కరెంటు అందుబాటులో ఉన్నా.. తెలంగాణ తప్ప దాదాపు అన్ని రాష్ట్రాల్లో కరెంటు సమస్య ఎందుకుందని కేసీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్? భావజాలం ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే రెండేళ్లలో దేశంలో వెలుగుజిలుగులు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. దేశానికి అన్నం పెట్టే రైతులను మోదీ అవమానిస్తున్నాడని, వారి తమ సమస్యల పరిష్కారం కోసం 13 నెలలు పోరాటం ఎందుకు చేయాలని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశమంతా ఉచిత కరెంటు ఇస్తామని స్పష్టం చేశారు. రైతు బంధును సైతం దేశవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

**కేసీఆర్ ప్రసంగం హైలైట్స్...**

- రెండేళ్లలో వెలుగు జిలుగుల భారత్ ను ఆవిష్కరిస్తాం.
- దేశమంతా మిషన్ భగీరథతో మంచి నీరు అందిస్తాం.
- ప్రతి సంవత్సరం 25 లక్షల మందికి దళితబంధు లబ్ది చేకూర్చుతాం.
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వర్తింపజేస్తాం.
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే విద్యుత్ ను ప్రభుత్వ అధీనంలోనే ఉంచుతాం.
- తెలంగాణలో ఇస్తున్నట్లు దేశమంతా ఉచిత విద్యుత్ ఇవ్వాలి. అందుకు అవసరమయ్యే ఖర్చు రూ.1.45 లక్షలు.
- మేం అధికారంలోకి వస్తే దేశమంతటా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేస్తాం.
- దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రైతు బంధు అమలు చేస్తాం.
- తెలంగాణ మోడల్ ను దేశమంతా తీసుకువస్తాం.
- సైనిక నియామకాల పథకం అగ్నిపథ్ ను రద్దు చేస్తాం.

**ప్రశ్నించేందుకు, చైతన్యం తెచ్చేందుకు పుట్టిందే బీఆర్ఎస్ : సీఎం కేసీఆర్**

ప్రశ్నించడంతో పాటు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్‌లాంటి భావజాలం ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే రెండేళ్లలో భారత్‌ను వెలుగుజిలుగుల దేశంగా తయారు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఖమ్మం సభలో కేంద్రం అవలంభిస్తున్న విధానాలను తూర్పారబట్టారు. రాష్ట్రాల మధ్య నీటి పంచాయితీలను పరిష్కరించడంలో విఫలమైందని దుయ్యబట్టిన కేసీఆర్, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. 'రష్యాలో అంగారా నదిపై 5968 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. ఘనాలో 5085 టీఎంసీల ప్రాజెక్టు ఉంది.
కెనడాలో 4944 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. ఈజిప్ట్‌లో నైలునదిపై 4500 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. పొరుగు దేశం చైనాలో యాంగ్జీ నదిపై 1400 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. అమెరికాలోని కొలరాడోలో 1200 టీఎంసీల ప్రాజెక్టు ఉంది. సువిశాల దేశం ఒక్క ప్రాజెక్టు వద్దా ? మంచినీళ్లకు బాధపడుదామా? సరైన పరిపాలన వచ్చి నదుల నీళ్లు భూమి మీదకు వచ్చి ప్రజల, పొలాల దాహం తీర్చాలా. సన్నాసుల్లా ఇట్లనే ఉండాలా? అని కోరుతున్న. ఇది ప్రశ్నించడానికి, చైతన్యం తేవడానికి పుట్టిందే బీఆర్ఎస్. ఖచ్చితంగా ఆరునైరా తెలంగాణ ఉద్యమం తరహాలో భారతదేశంలో ఉద్యమం తెచ్చేందుకు పోరాటం. బకెట్ నీళ్ల కోసం చెన్నై నగరం అర్రులు చాచాలా? వాటిపై సినిమాలు వచ్చినా మనకు సిగ్గు రాదా?' అంటూ ధ్వజమెత్తారు.

**రాష్ట్రాలకు తాకులాటలు పెడుతున్నరు..**

'సట్లెజ్ ఉప నదులపై పంజాబ్, హర్యానా తన్నుకుంటయ్. మహానది నీళ్ల కోసం ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. నర్మద జలాల కోసం గుజరాత్, మధ్యప్రదేశ్ కొట్లాట, కావేరి జలాల కోసం తమిళనాడు, కర్నాట కొట్లాట.. గోదావరి నదుల మీద మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రాల పంచాయితీ. చాటలో తవుడు పోసి కుక్కలకు కోట్లాట పెట్టినట్లు రాష్ట్రాల మీద తాకులాట పెడుతున్నరు. చేతగాక పరిపాలన చేయరాక, చట్ట స్పూర్తి తేక.. సహజంగా, అప్పు అవసరం లేని బ్రహ్మాండంగా సహజ సంపదను వినియోగించే తెలివి లేక, డొల్ల మాటలు చెప్పే పరిపాలకులు కావాలా? పొద్దుపుచ్చే పరిపాలకులు కావాలా? నిజాయితీగా పనిచేసే వారు కావాలా? మన కాళేశ్వరం కాలేదా? పాలమూరు అవుతలేదా? సీతారామ ఖమ్మంలో పరుగులు పెడుతలేదా? అనవసరంగా పడుతున్న, పెడుతున్న కష్టాల నుంచి భారత జాతిని విముక్తి చేసేందుకే బీఆర్ఎస్. వేరే ఉద్దేశం లేదు. ఈ దుర్మార్గానికి కారణభూతులు కాంగ్రెస్, బీజేపీ. రెండు రెండే. కాంగ్రెస్ ఉంటే బీజేపీ, బీజేపీ ఉంటే కాంగ్రెస్‌ను తిట్టడం. ఈ తిట్ల పురాణమా కావాల్సింది? మన గొంతులు తడవాలా? పొలాలు పండాలా? దయచేసి ఆలోచించాలి' అని పిలుపునిచ్చారు.

**అదే బీఆర్ఎస్ డిమాండ్.. నినాదం..**

'దేశంలో అందుబాటులో ఉన్న కరెంటు 4లక్షల మెగావాట్లు. ఈ దేశం ఎన్నడూ 2.10లక్షల మెగావాట్లకు మించి వాడలే. ఒక్క తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడా 24 గంటల కరెంటు ఇచ్చేది లేదు. ఏడేళ్ల కింద మన గతి ఏమి ఉండేది. బీఆర్ఎస్‌లాంటి భావజాలం ఉన్న పార్టీ అధికారంలోకి రెండేళ్లలో వెలుగుజిలుగుల భారతదేశాన్ని తయారు చేస్తాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వమంటే దానిపై 96కథలు. దోపిడీదారులు అన్నట్లు, రేవ్‌డీ కల్చర్ అనీ, ఉచితాలు అని పేర్లు పెట్టి దేశానికి అన్నం పెట్టే రైతులను అవమానిస్తున్నారు. వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు సిగ్గుపడాలి.
ఇంత సంపద, ఇంత భూమి ఉన్న దేశంలో రైతుల తమ సమస్యల కోసం 13 నెలలు ఢిల్లీలో రాజధానిలో ఆందోళన చేసే దుస్థితా?. ఇదేనా దేశాన్ని పాలించే విధానం. ఇదేనా మోసం.. దగా..? వాళ్లకు ఇష్టమున్న వారికి 13,14 లక్షల కోట్లు ఎన్‌పీఏల పేరుతో పెట్టుబడిదారులకు దోచిపెట్టారు. దేశమంతా తెలంగాణలో ఇస్తున్నట్లుగా ఉచిత కరెంటు ఇవ్వాలి. దీనికయ్యే ఖర్చు లక్షా 45 వేల కోట్లు మాత్రమే. రేపు బీఆర్ఎస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రతిపాదించే ప్రభుత్వం వస్తే భారతదేశం మొత్తానికి తెలంగాణ మోడల్ మాదిగా దేశమంతా ఉచిత విద్యుత్ అందిస్తాం. తెలంగాణ రైతుబంధు లాంటి స్కీమ్ భారతదేశమంతా అమలు చేయాలనేదే బీఆర్ఎస్ నినాదం, డిమాండ్' అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఆర్థిక సంక్షోభంలో టీఆర్ఎస్ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

పెంచామన్నారు. దేశంలో పూర్తిస్థాయిలో విద్యుత్ అందుబాటులోకి వచ్చిందన్నారు. కేంద్ర సర్కార్ మీటింగ్‌లకు కేసీఆర్ వచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 9ఏళుగా రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని.. ఇప్పుడు దేశాన్ని దోచుకునేందుకు సిద్ధమైందని ఆరోపించారు. 9ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు చనిపోతున్నా కేసీఆర్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని.. కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

## నా మాటల్ని వక్రీకరించిన్రు

- మొదటి పేజి తరువాయి

వక్రీకరిం చారని వాపోయారు. 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని తాను చెప్పలేదని అన్నారు. 15 నుంచి 20 స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ నుంచి తీవ్ర పోటీ ఉంటుందని, అందుకే 20 స్థానాల్లో కొంచెం సర్దుకోవాల్సి వస్తుందని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. మీడియా తన వ్యాఖ్యలను వక్రీకరించిందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని ఎర్రబెల్లి అభిప్రాయపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి లక్ష మంది స్వచ్ఛందంగా సభకు తరలివస్తున్నరాని చెప్పారు. రైతులు పనులు వదులుకుని సైతం బీఆర్ఎస్ సభకు వస్తున్నారని అన్నారు.

## ఉక్రెయిన్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం... హోం మంత్రి సహా 18 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

రాజధాని కీవ్ శివార్లలోని ఓ కిండర్ గార్టెన్ పాఠశాల సమీపంలో ఈ హెలికాప్టర్ కూలిపోయింది. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. కాగా, కూలిపోయిన హెలికాప్టర్ ఉక్రెయిన్ ప్రభుత్వ ఎమర్జెన్సీ సేవల విభాగానికి చెందినదని పోలీసులు వెల్లడించారు. హెలికాప్టర్ కూలిపోయిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన అధికారులు కిండర్ గార్టెన్ పాఠశాల నుంచి చిన్నారులను, సిబ్బందిని అక్కడి నుంచి తరలించారు. పాఠశాల భవనం వద్ద హెలికాప్టర్ శకలాలు చెల్లాచెదురుగా పడ్డాయి. హెలికాప్టర్ కూలిపోయిన సమయంలో వెలుతురు సరిగా లేదని, దట్టమైన పొగమంచు అలముకుని ఉందని తెలుస్తోంది .

## ప్రజల అభిమానానికి విలువ కట్టలేం

- మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. ప్రజల అభిమానాన్ని దేనితోనూ కొనలేరన్న ఆయన.. ప్రజలు తలుచుకుంటే ఎంత పెద్ద నేతలనైనా కూకుటివేళ్లతో పెకిలిస్తారని అన్నారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీకి ప్రభుత్వాలను కూల్చడం వెన్నతో పెట్టిన విద్య అని భగవంత్ మాన్ అన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతోందని వాపోయారు. బీజేపీ చెప్పే ప్రతి మాట అబద్ధమేనన్న ఆయన.. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ బీజేపీ అమ్మేస్తోందని, ఆ పార్టీ అరాచకాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## 2023లో మోగిన అసెంబ్లీ ఎన్నికల నగారా

**న్యూఢిల్లీ, :** 2023లో తొలి భాగంలో మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మేఘాలయా, త్రిపురలకు ఎన్నికల తేదీలను ప్రకటించింది. ఈ మేరకు బుధవారం సీఈసీ రాజీవ్ కుమార్.పాత్రికేయ సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. మొత్తం 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న నాగాలాండ్‌కు ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 13,09, 651 మంది ఓటర్లు ఉన్నారు అక్కడ. అందులో 59 స్థానాలు ఎస్టీ కేటాయింపు కాగా జనరల్ కేటగిరీ ఒక్క స్థానానికే ఉంది. ఇక 12 జిల్లాలతో 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మేఘాలయా అసెంబ్లీకి ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 21,61,129 ఓటర్లు ఉన్నారు అక్కడ. 55 స్థానాలు ఎస్టీ, జనరల్ కోటాలో 5 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఎనిమిది జిల్లాలు, 60 స్థానాలు ఉన్న త్రిపుర అసెంబ్లీకి ఫిబ్రవరి 16వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 28,13,478 మంది ఓటర్లు ఉన్నారు అక్కడ. ఇక్కడ 30 జనరల్, ఎస్సీ 10, ఎస్టీ 20 స్థానాలు ఉన్నాయి. మొత్తం 180 స్థానాలకు జరగబోయే ఎన్నికల కోసం 9,125 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. మార్చి 2వ తేదీన మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు.

## కేసీఆర్‌కు అండగా ఉంటాం

- మొదటి పేజి తరువాయి

నిలుస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ జాతికి దిశానిర్దేశం చేస్తుందన్న పినరయి.. కేసీఆర్ పోరాటానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. సమీకృత కలెక్టరేట్ల నిర్మాణం అద్భుతమన్న ఆయన.. కేసీఆర్ సర్కారు అమలు చేస్తున్న పథకాలను ప్రశంసించారు. కంటి వెలుగు స్కీం చరిత్రలో నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో రాజ్యాంగ సంక్షోభం నెలకొందని పినరయి విజయన్ అన్నారు. దేశ సమగ్రత, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. రాష్ట్రాల అభిప్రాయాలతో సంబంధం లేకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహిస్తోందని, ఫెడరల్ స్పూర్తికి వ్యతిరేకంగా మోడీ పాలన సాగుతోందని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్?లు కలిసి పాలిస్తూ ప్రజల్లో విద్వేషాలు పెంచుతున్నాయని పినరయి ఆరోపించారు. రాష్ట్రాలకు రావాల్సిన నిధులు ఇవ్వకపోగా.. గవర్నర్ వ్యవస్థను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు.

## మొహాల్లా క్లినిక్‌లు చూసి కేసీఆర్ బస్తీ దవాఖాన పెట్టిండు

- మొదటి పేజి తరువాయి

చూసే కేసీఆర్ బస్తీ దవాఖానాలు పెట్టారని అన్నారు. ఢిల్లీ స్కూళ్లు చూసిన తర్వాతే స్టాలిన్ తమిళనాడు బడులలో మార్పులు చేశారని కేజ్రీవాల్ అన్నారు. విద్యా, వైద్యం బాగుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు. కేంద్రం చెప్పినట్లే గవర్నర్లు నడుచుకుంటున్నారని ఆరోపించారు. గవర్నర్లతో మోడీ విపక్ష సీఎంలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి కానీ మనం వెనకబడి పోయామని కేజ్రీవాల్ అన్నారు. కొట్లాడం కాదు నేర్చుకుంటే దేశం ఎక్కడికో పోతుందన్నారు. ఒకర్నుంచి మరొకరు నేర్చుకుంటే అభివృద్ధికి మార్గం ఏర్పడుతుందని చెప్పారు.

## తెలంగాణ నుంచి బీజేపీని తరిమికొట్టండి



ఖమ్మం బీఆర్ఎస్ ఆవర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని యూపీ మాజీ సీఎం, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీని తరిమికొట్టే పోరాటం తెలంగాణ నుంచే ప్రారంభం కావాలని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో మాట్లాడిన అఖిలేష్.. మోడీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో కూర్చొని ఒక్కో రాష్ట్రాన్ని ధ్వంసం చేయాలని చూస్తోందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీని తరిమికొట్టే ఉద్యమం తెలంగాణ నుంచే నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీకి రోజులు దగ్గరపడ్డాయన్న అఖిలేష్.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని గద్దెదించడం ఖాయమని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంలను కేంద్రం కాపీ కొడుతోందని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకున్న మోడీ సర్కారు విపక్ష నేతలను ముప్పు తిప్పలు పెడుతోందని అఖిలేష్ విమర్శించారు. కేంద్రం తీరుతో ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ పాలనలో దేశం వెనక్కిపోతోందని అభిప్రాయపడ్డారు. బీజేపీ జీ 20 మీటింగ్ ను సైతం ఎన్నికల ప్రచారానికి వాడుకుంటుందని అఖిలేష్ సటైర్ వేశారు. తెలంగాణలో బీజేపీని తరిమికొడితే ఆ తర్వాత యూపీ నుంచి ఆ పార్టీని సాగనంపుదామని అన్నారు.

## బండి సంజయ్ కుమారుడి మరో వీడియో వైరల్.. చర్యలు తీసుకున్న యూనివర్సిటీ!

- తోటి విద్యార్థిని కొట్టిన బండి భగీరథ్
- స్నేహితుడి చెల్లెలిని ఇబ్బంది పెట్టినందుకే బుద్ధి చెప్పాడని బాధితుడి వివరణ
- మరో వ్యక్తిని భగీరథ్ కొడుతున్న వీడియో వెలుగులోకి



బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన రెండు వీడియోలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. హైదరాబాద్ లోని మహీంద్ర యూనివర్సిటీలో చదువుతున్న బండి సాయి భగీరథ్ వివాదంలో చిక్కుకున్నారు. తోటి విద్యార్థిపై దాడి చేసి, చేయి చేసుకున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ముందుగా ఓ వ్యక్తిపై భగీరథ్, అతని స్నేహితుడు చేయి చేసుకోవడమే కాకుండా రాయలేని భాషలో తిడుతున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు తెలుస్తోంది. అయితే, భగీరథ్ చేతిలో దెబ్బలు తిన్న వ్యక్తి దీనిపై వివరణ ఇచ్చాడు. ఇది పాత వీడియో అని, స్నేహితుడి సోదరిని ప్రేమించాలంటూ ఇబ్బంది పెట్టడంతోనే భగీరథ్ తనను కొట్టాడని చెబుతూ వీడియో రిలీజ్ చేశాడు. తామిద్దరం ఇప్పుడు కలిసిపోయామని, కొందరు కావాలనే పాత వీడియోను వైరల్ చేస్తున్నారని చెప్పాడు. కానీ, భగీరథ్ అతని స్నేహితుల బృందం మరో విద్యార్థిని కొడుతున్న ఇంకో వీడియో నెట్ లో వైరల్ అయ్యింది. దాంతో, భగీరథ్ తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తండ్రి అండ చూసుకునే ఇలా రెచ్చిపోతున్న భగీరథ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ క్రమంలో భగీరథ్ ను మహీంద్ర యూనివర్సిటీ సస్పెండ్ చేసినట్టు తెలుస్తోంది.

## దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది



ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కేంద్రం గవర్నర్లతో ఇబ్బంది పెడుతోందని సీపీఐ నేత డి. రాజా ఆరోపించారు. రాజ్యాంగేతర శక్తిగా మారుతున్న బీజేపీ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో మాట్లాడిన ఆయన.. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. బీజేపీ చెబుతున్నట్లు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని మండిపడ్డ రాజా.. వన్ పార్టీ వన్ లీడర్ విధానంతో బీజేపీ ముందుకెళ్తోందని ఆరోపించారు. మోడీ సర్కారురాష్ట్రాల సమస్యలను పట్టించుకోకుండా బడా బాబులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ అన్ని రంగాల్లో పురోగమిస్తోందన్న డి. రాజా కేసీఆర్ సర్కారుపై ప్రశంసల జల్లు కురిపించారు. కరెంటు కోతలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రస్తుతం కలిసి పోరాడితే తప్ప దేశాన్ని కాపాడుకోలేని పరిస్థితి వచ్చిందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సెక్యులర్ పార్టీలన్నీ కలిసి బీజేపీ నుంచి దేశానికి విముక్తి కలిగించాలని డి. రాజా పిలుపునిచ్చారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
19 జనవరి 2023
www.subhatelangana.in


## యూనియన్ బ్యాంక్ మేజరుకు సన్మానం.

- బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జటోత్.హుస్సేన్ నాయక్.



**మహబూబాబాద్ :**గూడూరు మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంక్. మేనేజర్ బన్సీలాల్ ను బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జటోత్ హుస్సేన్ నాయక్ శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ ఆశించిన విధంగా పేద ప్రజల వద్దకు బ్యాంకు సేవలు అందాలని కోరినారు.ఆ దిశగా గూడూరు బ్యాంక్ బ్రాంచి మేనేజర్, మరియు సిబ్బంది మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో కూడా సేవలందించడం నా అదృష్టం అని అన్నారు.మండల కేంద్రంలోని ఉపాధి అవకాశం కోసం ప్రధానమంత్రి ముద్ర యోజన తో పాటు అనేక రకాల బ్యాంకు లోన్లను అందిస్తూ చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతున్న సందర్భంగా గూడూరు మండల బిజెపి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగిందనీ హుస్సేన్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది. మరియు బిజెపి మండల అధ్యక్షులు వాంకుడోత్.మోతిలాల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి.సురేందర్,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గూగులోత్.రాంబాబు నాయక్, బోడ.వెంకన్న, సీతారాం నాయక్, మోదీ నాయక్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం చేరుకున్న పండరీపూర్ పాదయాత్ర భక్తుల దిండి.





పండరీపుర భక్తుల దిండి ముదేల్లి బాలరాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఒక్క150 మంది భక్తులతో పాదయాత్రగా పండరిపూర్ దర్శనానికి బయలుదేరారు. ముదేల్లి నుండి బాలరాజ్ మహారాజ్ 150 మంది భక్తులతో పండరిపూర్ దర్శనానికై పాదయాత్రగా బయలుదేరారు. బుధవారం నాడు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామానికి సాయంత్రం చేరుకున్నారు. రాత్రి అక్కడే భజన కీర్తన కార్యక్రమాలు నిర్వహించి అక్కడే బస చేసి అక్కడే రాత్రి నిద్ర చేస్తారు. గౌరారం నుండి ఉదయం బయలుదేరి పిట్లం కు గురువారం నాడు చేరుకుంటారు. వారికి పిట్లంలోని బాన్సువాడ రోడ్ కుగల వీర బ్రహ్మేంద్ర స్వామి మందిరం దగ్గర నుండి వారికి స్వాగతం పలుకుతూ శోభయాత్రగా భగవంతుని నామ స్మరణ చేస్తూ పాత గ్రామపంచాయతీ వద్దగల విఠలేశ్వర స్వామి మందిరానికి చేరుకొని అక్కడ బగవంతుని నామ స్మరణతో భజన కీర్తనలు నిర్వహించారు. అక్కడినుండి వెంకటేశ్వర స్వామి మందిరానికి చేరుకొని అక్కడ భజన కీర్తన హారతి పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం 12:30 కు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అక్కడినుండి వారికి హస్నాపూర్ గ్రామం వరకు వీడ్కోలు చెప్తారు. అక్కడి నుండి దిండి వేంపల్లి హనుమాన్ మందిర్ చేరుకొని అక్కడే రాత్రికి బస చేసి నిద్ర చేస్తారు శుక్రవారం ఉదయం పాదయాత్రగా పండరిపూర్ దర్శనానికి

## జర్నలిస్టులకు సొంతింటి కల సహకారం చేయాలని అధికారులకు ఆదేశం కేసీఆర్

- కేసీఆర్ ప్రకటన పట్ల టీయూడబ్ల్యూజే హర్షం
- రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ మరియు ఐజేయు ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్



ఖమ్మం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు స్థానికంగా స్థల సేకరణ జరిపైనా సరే ఇళ్ల స్థలాలను కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ ప్రకటన చేయడం పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం ఖమ్మం లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో జర్నలిస్టులను ఉద్దేశించి సీఎం ప్రసంగించడం, ఇళ్ల స్థలాల కేటాయింపు బాధ్యతను ఆర్థిక మంత్రి హరీష్ రావు కు అప్పజెప్పడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనువైన ప్రభుత్వ స్థలం ఉంటే అక్కడ కేటాయింపు చేయాలని, లేని యెడల స్థల సేకరణ చేసైనా జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలని పేర్కొంటూ, ఫోటో , వీడియో జర్నలిస్టులకు కూడా ఈ కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని చెప్పడం పట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఐజేయు ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, కార్యదర్శి రాజమౌళి చారి లు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఈ ఇళ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన ఖమ్మం టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ వారి బృందం చొరవ పట్ల రాష్ట్ర సంఘం వారికి అభినందనలు తెలిపింది.

## బైక్ పై వెళ్తూ ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొని యువకుడు మృతి.



యువకుడు బైక్ పై వెళ్తూ ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీ కొని అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని, చిల్లర్గి గ్రామానికి చెందిన అంత గౌని శేఖర్ 23 బైక్ పై వెళుతూ బ్రాహ్మణపల్లి గేటుకు సమీపంలోని ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలిని ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో, ఏఎస్ఐ లింబాద్రి ఆధ్వర్యంలో, పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం...

- భారీ ఎత్తున పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కార్యకర్తలు...
- కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి..

**(ఉప్పల్/శుభ తెలంగాణ/జనవరి18)**ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో భారీ ఎత్తున ఉప్పల్ నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎక్కడ మొత్తం గులాబీమయం అయిందని దేశం ఒక మార్పులు కోరుకుంటుందని అది కేవలం బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేశాన్ని ఇప్పటికే కార్పొరేట్ మయం చేస్తున్న బిజెపిని కట్టడి చేయాలంటే కేవలం బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామ రావు ,మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తాండ వాసుదేవ్ గౌడ్, సీనియర్ నాయకులు కొదండం ధర్మా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరో డివిజన్ లో 5 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పల్లపు రవి.....



**(జవహర్ నగర్/శుభ తెలంగాణ/జనవరి18)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో ఆరో డివిజన్ బి జె ఆర్ నగర్,మల్లికార్జున్ నగర్ లో5 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పల్లపు రవి .ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు పల్లపు ఉపేంద్ర,యూత్ అధ్యక్షుడు పల్లపు ప్రశాంత్,అధ్యక్షుడు జంగిటి రమేష్,మహిళా అధ్యక్షురాలు జనలక్ష్మి, కళావతి జయమ్మ స్వరూప,రవీందర్ గౌడ్,సతీష్ గౌడ్,ఆంజనేయులు చారి,చంద్రమోహన్ చారి తదితరులు పాల్గొన్నారు

# కంటివెలుగు కార్యక్రమం పై అవగాహన..

### కాప్రా యూసీడి వింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం....



| Date: 19-01-2023 | | | |
|---|---|---|---|
| Sl. No | Kanti Velugu Center Name | Covered Colonies | Ward No & Name |
| 1 | Gandhi Nagar Community Hall | Hasthinapur | 1-Kapra |
| 2 | Kamala Nagar Welfare Association | Bhavani Nagar | 2-Dr.A.S.Rao Nagar |
| 3 | Bhavani Nagar Community Hall | Kushaiguda Industrial Area | 2-Dr.A.S.Rao Nagar |
| 4 | E.C.Nagar Senior Citizen Building | Nehru Nagar - Jammigadda | 3-Cherlapally |
| 5 | HB Colony Ward Office | Mangapuram Colony | 4-Meerpet, HB Colony |
| 6 | Gouda Sangham Community Hall | Baba Nagar | 5-Mallapur |
| 7 | Bhavani Nagar Community Hall | Errakunta | 6-Nacharam |

ప్రతిరోజు తర్వాత రోజు కంటివెలుగు కేంద్రాల వారీగా కవర్ అయ్యే కాలనీల షెడ్యూల్

(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి18)కాప్రా సర్కిల్ పరిధిలో ప్రభుత్వం మొదటి విడతలో ఏడు కంటి వెలుగు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇట్టి అవకాశాన్ని కాప్రా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాప్రా యూసీడి వింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.కంటి వెలుగు కేంద్రాలలో సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతి రోజు ఉ 9 గంటల నుండి సా 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని.18 ఏళ్ళు పైబడిన వారందరు అర్హులు. కంటి వెలుగు పరీక్షల కొరకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకొని వెళ్లగలరని అధికారులు తెలిపారు.

# నందమూరి తారక రామారావు కు ఘన నివాళులు..

**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 18)**నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాలకు కూడు గుడ్డ నీడ నినాదంతో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి కాంగ్రెస్ కబంధహస్తాల నుండి తెలుగు రాష్ట్రాలను కాపాడిన ఏకైక నాయకుడు పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన ఏకైక నాయకుడు పటేల్ పట్వారి వ్యవస్థను కూకట వేళ్ళతో పెకిలించి పేద ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యం అందించి పేదలకు జనతా వస్త్రాలను అందించి బడుగు బలహీన వర్గాల కళ్ళల్లో ఆనందం చూసిన ఏకైక నాయకుడు నేటి యువతరానికి మార్గదర్శి స్వర్గీయ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిగొండ పాండు, ఎస్ ఏ రహీం,పడాల ఆనంద్ చారి, పరంధామయ్య చారి, నాగేశ్వరరావు, బోళ్ళ వెంకటేష్, కాట్రాజ్,జనార్ధన్,రాములు,టింకు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లను చైతన్యం చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులది



- మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి
- టిఏజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు ఆకాంక్ష.
- అతి త్వరలో కార్పస్ ఫండ్ ఏర్పాటు:డాక్టర్ తనుగుల జితేందర్ రావు

**(హైదరాబాద్/శుభ తెలంగాణ/జనవరి18)**రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్యం చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉందని,మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రజలకు వారధిగా మీడియా పని చేయాలని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తనయులు,తెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిఏజేఎఫ్)చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు ఆకాంక్షించారు.ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తున్న మీడియా నైతికతతో వ్యవహరించాలని కోరారు.టీఏజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ లో గల పీవి గ్లోబల్ ఫౌండేషన్ లో బుధవారం రోజు టీఏజెయఫ్ యూనియన్ సమావేశం నిర్వహించారు.పీవీ ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై నాలుగు జిల్లాలు మెదక్,సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి నుంచి వచ్చిన టీఏజేఎఫ్ యూనియన్ సభ్యులందరికీ నియామక పత్రాలు,గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివిధాలుగా యూనియన్ సభ్యులకు అండగా ఉంటామని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.యూనియన్ అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ అతి త్వరలో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.జర్నలిస్టులకు సహకారంగా ఉంటామని హామీ ఇచ్చారు.యూనియన్ లో ఐక్యమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిఏజెఎఫ్ అందోల్ నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ మహబూబ్,అందోల్ ఉపాధ్యక్షులు బి రాజు,పుల్కల్ మండలం అధ్యక్షుడు అశోక్, మునిపల్లి మండలం అధ్యక్షుడు ఎం రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్ నరసింహులు,ఎన్ఎస్ ఛానల్ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ నరసింహులు,మెదక్ జిల్లా అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు సురేష్,చిల్పిచేడ్ అధ్యక్షుడు బి రాజు,ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, అల్లాదుర్గ్ అధ్యక్షుడు నాగరత్నం,ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్,మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగౌడ్,వట్టిపల్లి మండలం అధ్యక్షుడు నర్సింలు,వట్టిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ టి వెంకటేశం,మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఠాకూర్ అరవింద్ సింగ్,పటాన్ చెరు అధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నతుడు

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్** : తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా గడ్డన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం రోజున వనస్థలిపురం పనామా వద్ద గల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటినుంచి ఈ పనమా చౌరస్తాను ఎన్టీఆర్ చౌరస్తాగా పిలుద్దాం అని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కోట్ల అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఎన్టీఆర్ భారత దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం జరిగింది అని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎల్బీనగర్ నుంచి ఆరు వరుసల రోడ్డు మంజూరు కావడం జరిగింది. ఈ రోడ్డు పనుల్లో భాగంగా పణమా దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం తొలగించవలసి వస్తే గనుక ఎన్ని అవంతరాలు వచ్చిన దగ్గరుండి పెద్ద విగ్రహం చేపిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ఎన్టీఆర్ అభిమానులు విగ్రహాన్ని ఎక్కడ పెట్టాలో కోరితే అక్కడే పెట్టిస్తానని తెలిపారు ఈ ఫ్లైఓవర్కు ఎన్టీఆర్ ఫ్లైఓవర్ గా నామకరణం చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్త, మదవరం నర్సింగరావు, ఎలమంచిలి భాను ప్రసాద్, బొల్లా శ్రీకాంత్,వెంపటి నరసింహారావు, ఇంద్రారెడ్డి, పోగుల రాంబాబు, శశి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం డి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా






**మేడ్చల్ జిల్లా** :ప్రతి సంవత్సరము పి ఆర్ ఐ ఎస్ బోనస్ ప్రతి సంవత్సరము డిపార్ట్మెంట్ ఆఫ్ అటోమిక్ ఎనర్జీ కేంద్ర ప్రభుత్వం ఇస్తూ ఉండేదని,ఈ సంవత్సరం రావలసిన బోనస్ ఇంతవరకు ఇవ్వలేదని ఏ ఎం డి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ బేగంపేట్ లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఎం డి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కె పవన్ కుమార్ హాజరయ్యారు. ఇ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరం ఏ ఎం డి ఉద్యోగులకు పి ఆర్ ఐ ఎస్ పనితీరుకు సంబంధించిన పరోత్సహక చెల్లించలేదని,కేంద్ర ప్రభుత్వం వెంటనే పి ఆర్ ఐ ఎస్ బోనసును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కొత్త పెన్షన్ పథకం రద్దుచేసి,పాత పెన్షన్ పథకంలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.డిపార్ట్మెంట్లో అవుట్ సోర్సింగ్ ను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎన్ శివకుమార్, రీజనల్ కార్యదర్శి వినోద్, రీజనల్ అధ్యక్షులు విజయ్ దాస్, 100 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం

● మంచికి మారుపేరె బి.ఎన్.రెడ్డి ట్రస్ట్
● గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఎల్లప్పుడూ ముందుంటుంది ట్రస్ట్
● బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**ఇబ్రాహీంపట్నం,** : యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన జపాల నర్సింహ కొన్నిరోజులుగా అనారోగ్యంగా బాధపడుతూ రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది. దీని పట్ల వారి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు అని విషయం తెలుసుకొని బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి బుధవారం కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారికి ధైర్యాన్నీ ఇచ్చారు.గ్రామంలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చిన వారికి పెద్దన్నగా నేనున్నానని ఆదుకుంటున్న మహా రాజు శేఖర్ రెడ్డి,నర్సింహ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఓరుగంటి రాధిక శేకర్, బండి ఉమరాణి అలెగ్జాండర్, మేకం శంకర్ బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, గ్రామస్థులు యంజాల యాదయ్య, గుంద్రపల్లి బుగ్గరాములు,కొండాపురం బాల్ రాజు తదిరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కేసీఆర్ బహిరంగ సభకు తరలి వెలుతున్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు .



డోర్నకల్ మండలం ములక్కలపల్లి గ్రామ స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఖమ్మంలో భారీ బహిరంగ సభకు తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు




ఖమ్మంలో కెసిఆర్ బహిరంగ సభకు అమ్మపాలెం గ్రామం స్థానిక సర్పంచ్ రాంబాయి శంకర్ ఆధ్వర్యంలో భారీ తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు ప్రజలు



ఖమ్మం లో కెసిఆర్ భారీ బహిరంగ సభకు చిలుకోడు గ్రామం నుండి బీ ఆర్ఎస్ పార్టీ జెండా ఊపి ప్రారంబించిన మాజీ సొసైటీ చైర్మన్ రాయల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు




కురవి మండలం ఎలుక చెట్టు తండా స్థానిక సర్పంచ్ అమ్రి కురివి ఎంపీపీ పద్మ రవి నాయక్ గ్రామ అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 400 మందితో తరలి వెళుతున్న నాయకులు ప్రజలు



డోర్నకల్ మండలం తెల్లబండ తండ నుండి ఎంపీపీ బాలు నాయక్ స్థానిక సర్పంచ్ శ్రీను, గ్రామ అధ్యక్షులు హానమ్మ, ఆధ్వర్యంలో ఖమ్మంలో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు 350 మందితో తరలి వెళుతున్న నాయకులు




డోర్నకల్ మున్సిపల్ 11వ వార్డు డోర్నకల్ వైస్ చైర్మన్ కోటిలింగం ఆధ్వర్యంలో ఖమ్మంలో కేసీఆర్ బహిరంగ సభకు తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు



డోర్నకల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నంద నాయక్, జోగ్య తండా గ్రామ అధ్యక్షులు అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ పద్మ వెంకన్న, ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు




డోర్నకల్ మండలం వెన్నారం సర్పంచ్ బోస్ వెంకన్న, నాగేశ్వరరావు, అధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలి వెళుతున్న వెన్నారం గ్రామ ప్రజలు నాయకులు.



డోర్నకల్ మండలం బొడ్రాయి తండా సర్పంచ్ గమ్మిరాజు, ఉప సర్పంచ్ భాస్కర్, గ్రామ అధ్యక్షుడు వెంకన్న, ధ్వర్యంలో ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభకు 420 మందితో తరలి వెళుతున్న జనం



ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు డోర్నకల్ మండలం రాము తండా నుండి సర్పంచ్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు.

# ఎన్టీఆర్ 27వ వర్దంతి సందర్బంగా ఘననివాళి

● ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

**ఎల్బీనగర్** : విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఎల్ బి నగర్ నియోజకవర్గము %దీ=ూ% పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి, చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి,చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి లతో కలిసి వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహనికి పూలమాల వేసీ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ... విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్యమంత్రి గా పనిచేశారని, తెలుగు జాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా తెలియపరిచారని ,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని ,కులమతాలకు అతీతంగా పనిచేశారని , విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాలలో బి సి లకు పెద్ద పీటవేశారని అన్నారు. జనం మదిలో నిలిచిన నందమూరి తారక రామారావు గారు తెలుగువారి గుండెల్లో 'అన్న'గానూ చెరిగిపోని స్థానం సంపాదించుకొన్నారు. అటు చిత్రసీమలో 'పెద్దాయన'గా జేజేలు అందుకున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమను మద్రాస్ నుండి హైద్రాబాద్ కు తరలించడానికి ఎంతో కృషి చెసారు .
ఆయన నీడన తమ ఉనికిని చాటుకున్నారు ఎందరో నటీనటులు. తన అనుకున్న వారందరికీ ఎన్టీఆర్ (%చీ=%) అండగా నిలిచి ఆదుకున్న సందర్భాలు ఎన్నో! ఎన్టీఆర్తో పోటీపడి నటించడం వల్లే ఇతరులు సైతం తమ ఉనికిని చాటుకోగలిగారు. ఎన్టీఆర్ చిత్రాల ద్వారానే ఎందరో వెలుగు చూసి, ఆ తర్వాత చిత్రసీమలో నూ రాణించగలిగారు. ఇలా స్మరించుకుంటూ పోతే ఎన్టీఆర్ చలనచిత్ర వైభవం భావితరాలకు సైతం స్ఫూర్తిదాయకమే అని చెప్పక తప్పదు అని రామ్మోహన్ గౌడ్ అన్నారు .ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కమ్మ సేవాసంఘం ప్రతినిధులు బొల్లినేని రాజేష్ , యలమంచిలి భాను ప్రసాద్ , రఘు, చల్లా ప్రసాద్ చౌదరి , నూతి శ్రీనివాస రావు , %ఖుూణ% ప్రసాద్ ,సాంబయ్య , రవి ,కర్నాటి అనిల్ చౌదరి , బోళ్ళ శ్రీకాంత్ చౌదరి , మాదవి చౌదరి ,కృష్ణ వేణి , ఆంజనేయులు ,గాడిపర్తి గోవర్ధన్,ఉప్పలపాటి రాజా,కర్నాటి కృష్ణమూర్తి, ఉప్పలపాటి రాజా విజయ్, సతీష్, బాబు,రావి రవి, బోడపాటి అశోక్ ,కొసరాజు రాజేశ్వరరావు, మహేంద్ర, %దీూ% నారాయణ హర్షవర్ధన్, నర్సింహారావు, శివ చౌదరి, ఉన్నం హరి బాబు హజరత్ చౌదరి , %దీ=ూ% పార్టీ నాయకులు మాధవరం నరసింహ రావు, పండాల రాజశేఖర్ గౌడ్ ,జాల శివ యాదవ్ ,జాజుల కిషోర్ గౌడ్,బాలు నాయక్ , అర్జున్ గౌడ్, హరి ప్రసాద్ , ఇందిరా రెడ్డి,నరసింహా గౌడ్,వీరణ్ణ యాదవ్ , రమణా రెడ్డి , శ్రీకాంత్, మౌలాలి బాషా,పంతు నాయక్, ప్రశాంత్ ,శేఖర్ , మండల శ్రీదర్ గౌడ్ ,రాజు నాయక్ ,వి బాలు ,వి దాస్, రాజు యాదవ్,కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com